


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :122 | ఆదివారం ఆగస్ట్ 23, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

## దౌత్యనీతి అంటే టీ20లే కాదు..

### టెస్టులూ ఉంటాయి: జైశంకర్



దౌత్యం, భౌగోళిక రాజకీయాలను ఎల్లప్పుడూ త్వరిత ఫలితాల దృష్టితో అంచనా వేయలేమని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. కొన్ని అంతర్జాతీయ సవాళ్లకు సహనం, దీర్ఘకాలిక నిబద్ధత అవసరమని చెప్పారు. 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత దౌత్యనీతి 'టీ20 క్రికెట్'ను పోలి ఉందా? అనే ప్రశ్నకు ఆయన ఈమేరకు స్పందించారు.

"అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘమైన, అనిశ్చిత ప్రక్రియలతో కూడుకున్నవి. భౌగోళిక రాజకీయ సమస్యలకు ప్రభుత్వాలు, మీడియా త్వరితగతిన పరిష్కారాలు కోరుకుంటాయి. కానీ వీటి పరిష్కారం సుదీర్ఘకాలంలో రూపుదిద్దుకుంటుంది. పేజ 2లో ▶

## సీఎం యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు..!

### వచ్చే ఏడాది యూపీలో అసెంబ్లీ ఎన్నికలు

- సీఎం యోగి సహా 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు
- జాబితాలో అఖిలేశ్ యాదవ్, మాయావతి కూడా
- ఒక్కో జాకెట్ ధర రూ.10 లక్షలు
- జాకెట్లు పొందిన వారిలో 11 మంది రాష్ట్ర మంత్రులు
- మరో 98 మంది నేతలు, ప్రముఖులకు భద్రత
- ఎన్నికల సన్నాహాల్లో బీజేపీ సర్వేలు
- నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, అభ్యర్థుల



2లో

## ఏపీలో 10,060 ఉద్యోగాలు..

### జాబ్ క్యాలెండర్ వచ్చేసింది..



- ఏపీలో 10,060 ఉద్యోగాలు.. జాబ్ క్యాలెండర్ 2026 విడుదల
- నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీ
- సెప్టెంబరు, అక్టోబరులో నోటిఫికేషన్లు
- గ్రూప్-1లో 149 పోస్టులు
- గ్రూప్-2లో 673 ఉద్యోగాలు
- విద్యాశాఖలో 2,995 పోస్టులు

2లో


## చంద్రంపాలెం పాఠశాల పేరు చెబితే.. వర్షం గుర్తొస్తుంది:

### మంత్రి లోకేశ్



2లో

- చంద్రంపాలెం పాఠశాలకు మంత్రి లోకేశ్ సందర్శన
- రూ.6.48 కోట్లతో పాఠశాల పునర్నిర్మాణ పనులు
- ఆర్వో ప్లాంట్, క్రీడా ప్రాంగణాల ప్రారంభం
- క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు అందుబాటులోకి
- వాకింగ్ ట్రాక్ ప్రారంభం




## లండన్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణకు ప్రపంచస్థాయి విద్యాసంస్థలే లక్ష్యం

- లండన్ యూనివర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్ బృందం
- హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుపై లండన్ వర్సిటీ ఆసక్తి
- విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యాలపై చర్చ
- కేంబ్రిడ్జ్ వర్సిటీ ప్రతినిధులతో సీఎం సమావేశం
- హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుకు ఆహ్వానం
- ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లపై చర్చ
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం
- తెలంగాణతో కలిసి పనిచేసేందుకు కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్ల ఆసక్తి

తెలంగాణకు ప్రపంచస్థాయి విద్యాసంస్థలను తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు బృందం లండన్ యూనివర్సిటీని సందర్శించింది. తెలంగాణలో ఉన్న అవకాశాలపై ఆ వర్సిటీ ప్రతినిధులతో సీఎం బృందం చర్చించింది. హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుకు ఆలోచిస్తున్నట్లుగా లండన్ వర్సిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు.

అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి తన బృందంతో కలిసి కేంబ్రిడ్జ్ వర్సిటీకి వెళ్లారు. ఆ వర్సిటీ ప్రతినిధులతో సమావేశమై విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను వివరించారు. రాజధాని నగరాన్ని ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే తమ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్‌కు చెందిన ప్రొఫెసర్లు జయదీప్ ప్రభ్, వెంకట శిరీష్ గండికోట తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఓట్లడిగే ప్రసక్తే లేదు:

### మంత్రి పొంగులేటి



- నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు.. ఓట్ల కోసం కాదు
- ఇళ్లిచ్చి ఓట్లు అడిగే ప్రసక్తే లేదు:
- అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు
- కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్
- నిజామాబాద్‌లో హౌసింగ్ టవర్ నిర్మాణ పనుల పరిశీలన
- పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన
- నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు

2లో

## గచ్చిబౌలి ఘటన..

### అలాంటి భవనాలన్నీ కూల్చేస్తాం: రంగనాథ్



2లో

- గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో అక్రమ భవనాలపై హైడ్రా కొరడా
- 50 గజాల్లో ఏడంతస్తుల భవనం.. పైగా పెంట్‌హౌస్
- నిబంధనలకు విరుద్ధమైన భవనాలు కూల్చివేస్తాం:

## డీఎస్సీలో అవకతవకలు జరగలేదు..

### జరగనివ్వను: సీఎం చంద్రబాబు



- మెగా డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు జరగలేదు
- అవకతవకలు జరగనివ్వను: సీఎం చంద్రబాబు
- మెరిట్ ఆధారంగానే పోస్టుల భర్తీ
- కేంద్ర నిబంధనల ప్రకారమే క్రీడా కోటా
- డీఎస్సీపై 350 పిటిషన్లు వేశారు
- ఉపాధ్యాయులను అగౌరవపరిచే కుట్రకు వైకాపా తెరలేపింది
- వైకాపా హయాంలో గ్రూప్-1 నియామకాల్లో అవకతవకలు
- ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గించాలి
- రాజకీయాల్లోనూ ప్రక్షాళన అవసరం
- నకిలీ మద్యంతో వేలాది మంది మృతి చెందారని చంద్రబాబు ఆరోపణ

అనకాపల్లి: మెగా డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు జరగలేదని సీఎం చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. అన్ని ఉద్యోగాల్లో చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్రీడా కోటా అమలు చేశామన్నారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచే కుట్రకు వైకాపా తెరలేపిందని మండిపడ్డారు. వైకాపా హయాంలో గ్రూప్ 1 నియామకాల్లో అవకతవకలకు పాల్పడి.. ఏపీపీఎస్సీని అస్తవ్యస్తం చేశారన్నారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పేజి 2లో ▶

## నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే..

### మీ కష్టాలు నాకు బాగా తెలుసు : హరీశ్ రావు



పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాజ్ గోపాల్ పేట్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విద్యార్థులను చూసి ఆగి వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే.

2లో

## కనకదుర్గమ్మను దర్శించుకున్న గోవా సీఎం



2లో

## భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: కిషన్ రెడ్డి



2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 23, 2026

# సంపాదకీయం

## ఆధునిక భారతానికి అతనే సర్కార్ !!

'భారతీయ చరిత్రకారులమైన మేము, ఏ ఇతర అజెండాను అనుసరించకుండా సొంత అజెండా ప్రకారమే రాయాలనుకున్న చరిత్రలనే రాశాము. అయితే ఇది గతించిన విషయం. ఆ మేధో స్వేచ్ఛ ఇప్పుడు లభించడం లేదు. అది వేగంగా కనుమరుగవుతున్నట్లు కనిపిస్తోంది'-- దశాబ్దాల తన మేధో కృషిని సింహావలోకనం చేసుకుంటూ ఆధునిక భారతదేశ చరిత్రకారుడు సుమిత్ సర్కార్ విచారగ్రస్తంగా చేసిన వ్యాఖ్యలివి.

ప్రతిభావంతమైన, సూత్రబద్ధమైన భారతీయ మార్క్సిస్ట్ చరిత్రకారులలో అగ్రగణ్యుడిగా సుదీర్ఘమైన, మేధో సంపద్వంతమైన జీవితాన్ని గడిపిన సుమిత్ సర్కార్ ఇతరులు రుద్దిన మూడు చారిత్రక అజెండాలను ఎదుర్కోవలసివచ్చింది. మొదటిది-- గతాన్ని ఆర్థిక నియతి దృక్కోణంలో అధ్యయనం చేసే పిడివాద మార్క్సిజం; రెండోది-- పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం అంతస్సంబంధ ధోరణి. మానవ సామాజిక ప్రవర్తన అధ్యయనంలో అత్యంత ప్రభావశీలమైన ఈ మేధో ధోరణి అమెరికాలో స్థిరపడిన లేదా ఆ దేశంలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన భారతీయులను మరీ ముఖ్యంగా బెంగాలీ విద్యాధికులను విశేషంగా ఆకర్షించింది. మూడోది-- సంఘ్ పరివార్ మతపరమైన మెజారిటేరియనిజం.

పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం ఆలోచనా ప్రసంగతుల ప్రభావ పరిధిలోనే ఉండిపోయేందుకు సుమిత్ సర్కార్ నిరాకరించారు. ఈ రెండు అత్యాధునిక చింతనాధోరణులను తిరస్కరించడంలో సబాల్టర్న్ స్టడీస్ స్కూల్ లోని తన సహచరుల కంటే చాలా కచ్చితమైన, స్పష్టమైన వైఖరిని ఆయన తీసుకున్నారు. వ్యక్తి జీవితంలోను, సమాజ గమనంలోను ఆర్థిక శక్తుల నిర్ణయించే పాత్రకు పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం తక్కువ ప్రాధాన్యమివ్వడాన్ని సుమిత్ సర్కార్ ఆమోదించలేకపోయారు. సంఘ్ పరివార్ హిందుత్వ భావజాలాన్ని ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. గతించిన యుగాల చరిత్రపై సంఘ్ తప్పుడు అవగాహనలు, వర్తమానంలో ప్రజాస్వామ్యానికి, బహుళత్వవాదానికి వాటి వల్ల ఎదురవుతున్న విషమ పర్యవసానాల కారణంగానే సంఘ్ పరివార్ బెడదలాన్ని మతపరమైన మెజారిటేరియనిజంను సుమిత్ సర్కార్ అమితంగా గర్హించారు.మార్క్సిజంతో సుమిత్ సర్కార్ సంబంధం మరింత సంక్లిష్టమైనది. మార్క్సిస్టు చింతనలోని ఆర్థిక నిర్ణయవాదంతో ఆయన పూర్తిగా విభేదించలేదు. భారతదేశంలో సామాజిక అసమానతలకు కులం, జెండర్ మూల స్తంభాలని, వర్గానికి ఉన్న ప్రాధాన్యమే ఆ రెండిటికీ ఉన్నదని ఆయన గుర్తించారు. సుమిత్ సర్కార్ తన సహచర చరిత్రకారులను దృష్టిలో ఉంచుకుని రాసిన పరిశోధనా పత్రాలలో గానీ, సామాన్య పాఠకులను దృష్టిలో ఉంచుకుని రాసిన వ్యాసాలలో గానీ మార్క్సిస్టు సిద్ధాంత పరిభాష ఉండదు. నాకు తెలిసినంతవరకు ఆయన ఏ కమ్యూనిస్టు పార్టీలోనూ ఎప్పుడూ సభ్యుడిగా లేరు.సుమిత్ సర్కార్ మొదటి పుస్తకం 'ది స్వదేశీ మూవ్‌మెంట్ ఇన్ బెంగాల్ (1903--1908) 1973లో ప్రచురితమయింది. బెంగాల్ విభజనకు ప్రతిస్పందనగా ప్రజ్వరిల్లిన ఈ స్వదేశీ ఉద్యమం యావద్భారతావనిలో రగిల్చిన అపూర్వ సామాజిక, రాజకీయ చైతన్యాన్ని ప్రతిభావంతంగా వివరించడంతో పాటు ఆ ఉద్యమ వైఫల్యాలను కూడా ఆయన నిశితంగా విశ్లేషించారు.1997లో ప్రచురితమైన సుమిత్ సర్కార్ మరో పుస్తకం 'రైటింగ్ సోషల్ హిస్టరీ'లో బెంగాలీలకు ఆరాధ్యులు అయిన రామకృష్ణ పరమహంస, ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌పై వ్యాసాలతో పాటు రాజకీయ భావజాలాల్లో కులం నిర్వహిస్తున్న పాత్ర, తాను అభిమానించే, లేదంటే ఆమోదించలేని చరిత్ర రచనా సంప్రదాయాలపై నిశిత విమర్శలతో కూడిన వ్యాసాలున్నాయి. ప్రస్తావిత రెండు పుస్తకాలూ మళ్లీ మళ్లీ చదవవలసిన పుస్తకాలే, సందేహం లేదు. అయితే సుమిత్ సర్కార్ రచనలలో అత్యంత ప్రసిద్ధమైనది 'మోడరన్ ఇండియా: 1885--1947.' ఆనాటి స్వాతంత్ర్యోద్యమంపై సమగ్రమైన, ప్రామాణికమైన రచన అది. వలసపాలన చివరి దశాబ్దాల్లో ఘటనలు, పరిణామాలు, సామూహిక జాతీయవాదం ఆవిర్భావాన్ని సుమిత్ సర్కార్ అనితరసాధ్యంగా వివరించారు. 'మోడరన్ ఇండియా' రాయడంలో తన రెండు ఉద్దేశ్యాలను ఆ పుస్తకం ముందుమాటలో ఆయన ఇలా పేర్కొన్నారు: 'మొదటిది-- రాజకీయ, సామాజిక, ఆర్థిక చరిత్రలోని ప్రత్యేక సమస్యలపై ఇటీవలి కాలంలో వెలువడిన అనేక పరిశోధనా గ్రంథాలను, ఇంకా వెలికితీసిన అపార సమాచారాన్ని ఒక చోట చేర్చడం; రెండవది-- నాయకుల కార్యకలాపాలు, ఆదర్శాలు లేదా వర్గ పోరాట వ్యూహాలకే జాతీయవాద చరిత్ర రచన ఇస్తున్న ప్రాధాన్యానికి ప్రత్యామ్నాయంగా.. కింది స్థాయి నుంచి (అంటే సామాన్య ప్రజల కోణం నుంచి) చరిత్రను రచించే అవకాశాలను పరిశీలించడం'. ఆ రెండు ఉద్దేశ్యాలు సంపూర్ణంగా నెరవేరాయి. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఉపఖండంలోని అన్ని ప్రాంతాలను ఆయన సమప్రాధాన్యమిచ్చారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే భారత జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలకే కాకుండా, పరాయి పాలకులపై ఆదివాసీ, రైతుల తిరుగుబాట్లకు కూడా సమంజసమైన ప్రాధాన్యాన్ని సుమిత్ సర్కార్ ఇచ్చారు. హిందూ--ముస్లింల మధ్య విభేదాలు ఊపిరిపోసుకున్న తీరుతెన్నులు, దేశ విభజన విషాద ఘటనలను ఆయన గొప్ప నైపుణ్యంతో, కచ్చితత్వంతో వివరించారు. ఈ విశిష్టతల కారణంగానే, ప్రచురితమైన 43 సంవత్సరాల అనంతరం కూడా సుమిత్ సర్కార్ విరచితమైన 'మోడరన్ ఇండియా' భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రపై అత్యుత్తమ ఏక సంపుటి పుస్తకంగా వెలుగొందుతోంది.'మోడరన్ ఇండియా'లో కులంపై సుమిత్ సర్కార్ చూపిన శ్రద్ధ మార్క్సిజంపై ఆయన సంప్రదాయ విరుద్ధ వైఖరులను సృష్టం చేస్తోంది. అంతేకాదు ముఖ్యంగా మహాత్మాగాంధీ చారిత్రక ప్రాధాన్యంపై ఆయన భావాలు, అభిప్రాయాలు వారసత్వంగా సంక్రమించిన మనో వైఖరులను ఆయన ఎంతగా విదనాడారో కూడా స్పష్టం చేస్తాయి. మహాత్మాగాంధీ అహింసాత్మక పోరాటం విప్లవ కార్యాచరణ నుంచి ప్రజలను దూరం చేసే కపట వ్యూహమని మార్క్సిస్టు సిద్ధాంతకర్తలు రజనీ పామీదత్, మానవేంద్రనాథ్ రాయ్ అభిప్రాయపడ్డారు. అలాగే మత సామరస్యానికి మహాత్ముడు ఇచ్చిన ప్రాధాన్యం వర్గ పోరాటాల నుంచి జన బాహుళ్యాన్ని వేరు చేసే యుక్తి మాత్రమేనని కూడా ఆ ఇరువురు తీవ్రంగా విమర్శించారు. అయితే సుమిత్ సర్కార్ ఆ ఇరువురితో విభేదిస్తూ గాంధీ రాజకీయాలలో చాలా లోతైన నైతిక అంశాలు ఉన్నాయని అర్థం చేసుకున్నారు. గాంధీకి సంబంధించి అహింస, సత్యాగ్రహం అనేవి 'ఒక గాఢమైన అనుభూతితో రూపుదిద్దుకున్న విశిష్ట తాత్వికతలు అని, వాటిలో మౌలికత ఉన్నదని, అది గణనీయమైనదేకాక విస్మరించరానిద'ని ఆయన స్పష్టం చేశారు. గాంధీ గురించిన సత్యాన్ని సర్కార్ సరిగానే గుర్తించారు. 'సత్యాన్వేషణే మానవ జీవిత లక్ష్యం' అని మహాత్ముడు అన్నారు. ఆయన ఇంకా ఇలా స్పష్టంగా చెప్పారు: 'అంతిమ సత్యాన్ని ఎవరూ పూర్తిగా తెలుసుకోలేరు. ఎవరికి వారు తమకు తోచిన పాక్షిక సత్యాన్ని ఇతరులపై హింస ద్వారా రుద్దడం పాపకార్యమే'. 1920ల తుదినాళ్ల పరిణామాలను చర్చిస్తూ గాంధీ గురించిన తన భిన్నాభిప్రాయాన్ని సుమిత్ సర్కార్ వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన వేళ మతోన్మాదం పెచ్చరిల్లి, భయంకరమైన హత్యాకాండ చోటుచేసుకున్నప్పుడు హిందువులు--ముస్లింల మధ్య సామరస్యాన్ని నెలకొల్పేందుకు నౌఖాళీలో గాంధీ శాంతియాత్ర నిర్వహించారు. ఆ తరువాత ఢిల్లీ, కలకత్తాలో నిరాహార దీక్షలు చేశారు. ఈ పరిణామాలు 'మహాత్ముని అత్యుత్తమ ఘడియలు' అని సుమిత్ సర్కార్ అభివర్ణించారు. మోడరన్ ఇండియా చివరి అధ్యాయంలో ఆయన ఇలా రాశారు: 'మహాత్మాగాంధీ నిజమైన గొప్పతనం, విశిష్ట గుణాలు ఆయన జీవితం తుదినాళ్లలో స్పష్టంగా కనిపించాయి'. ప్రపంచం ముక్తకంఠంతో ఒప్పుకున్న సత్యమిది.కొత్తగా వెలుగులోకి వచ్చిన ప్రాథమిక చారిత్రక సమాచారం ఆధారంగా, అవసరమైతే తన అభిప్రాయాలను మార్చుకోవడానికి సుమిత్ సర్కార్ వెనుకాడేవారు కాదు. ఆయన గొప్ప వచన రచయిత. పదాలను గొప్ప నైపుణ్యంతో ఉపయోగించేవారు. తన భావాలను సూటిగా, స్పష్టంగా చెప్పేవారు. లయబద్ధమైన వాక్యాలను సృష్టించడంలో ఆయనకు ఆయనే సాటి. ఈ కారణంగానే ఆయన పుస్తకాలు విద్వత్ లోకాన్ని దాటి సామాన్య పాఠకులకు ప్రీతిపాత్రమయ్యాయి. సుమిత్ సర్కార్ స్ఫూర్తిదాయక అధ్యాపకుడు కూడా. ఆయన బోధనా విధానం గాంధేయ పద్ధతిలోను, ప్రజాస్వామ్యయుతంగాను ఉండేదని జర్నలిస్ట్ రావిశ్ కుమార్ ప్రశంసించారు.

**ఎడిటర్ చైతన్య**

# ఏపీలో 10,060 ఉద్యోగాలు..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొత్తంగా 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ 2026ను విడుదల చేసింది. మొత్తం నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. గ్రూప్- 1లో 149 పోస్టులు, గ్రూప్- 2లో 673 ఉద్యోగాలు, విద్యాశాఖలో 2,995 పోస్టుల (టీచర్ పోస్టులు సహా)తో పాటు పోలీస్, ఫైర్, జైళ్లు, అటవీ, పశు సంవర్ధక, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆర్థికశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

మొత్తం నాలుగు దశల్లో 10వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేయగా.. తొలి దశలో 1,523 పోస్టులు (ఉన్నత విద్యాశాఖ ద్వారా మే 15నే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ ప్రారంభించారు).

రెండో దశలో 3,231 పోస్టులకు సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ ఇస్తారు. దీనికింద గ్రూప్-1 ఉద్యోగాలతో పాటు, పోలీస్, అటవీ, పశుసంవర్ధక తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు.

మూడో దశలో 2,311 పోస్టులకు అక్టోబరు 15న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఇందులో భాగంగా గ్రూప్-2, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ శాఖల్లో భారీగా పోస్టులు భర్తీ చేస్తారు.

నాలుగో దశలో 2,995 పోస్టులకు అక్టోబర్ 15న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో టీచర్ పోస్టులతో పాటు మరికొన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తారు. పూర్తి వివరాలను ఈ కింది పీడీఎఫ్‌లో చూడొచ్చు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న గోవా సీఎం

మొదటిపేజీ తరువాయి

ఇంద్రకీలాద్రి: గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ శనివారం బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. పర్యటనలో భాగంగా ఇంద్రకీలాద్రికి చేరుకున్న ఆయనకు దేవస్థాన ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె. శీనా నాయక్ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం.. శేషవస్త్రం, అమ్మవారి పవిత్ర చిత్రపటం, తీర్థప్రసాదాలను అందించారు. అంతకుమందు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న సీఎంకు.. జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ స్వగతం పలికారు.

# చంద్రంపాలెం పాఠశాల పేరు చెబితే.. వర్షం గుర్తొస్తుంది:

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: భీమిలి నియోజకవర్గం పరిధిలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ (ఫాశీఎవంప్త) సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. పాఠశాలలో సుమారు రూ.6.48 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన పునర్నిర్మాణ పనులను భీమిలి, గాజువాక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్‌తో కలసి మంత్రి లోకేశ్ ప్రారంభించారు. స్కూల్‌లో తాగునీటి ఆర్వో ప్లాంట్, క్రికెట్, వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్, వాకింగ్ ట్రాక్‌ల ప్రాంగణాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో వాలీబాల్, బాస్కెట్ బాల్ ఆడి సందడి చేశారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. "చంద్రంపాలెం పాఠశాలకు రావడం ఇది మూడో సారి. వచ్చిన ప్రతి సారీ భారీ వర్షం కురుస్తోంది. ఈ పాఠశాల పేరు చెబితే వర్షం గుర్తొస్తుంది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న పాఠశాలకు కూడా నేను మూడుసార్లు వెళ్లలేదు" అని సరదాగా వ్యాఖ్యానించారు.

# భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

"రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా? ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమీషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమీషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయి" అని కిషన్ రెడ్డి అన్నారు.

# నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే..

మొదటిపేజీ తరువాయి

ఆ చదువుల ప్రాముఖ్యత, విద్యార్థుల కష్టాలు నాకు బాగా తెలుసు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు 7 దశాబ్దాల సుదీర్ఘమైన, ఘనమైన చరిత్ర ఉంది. ఎందరో నిరుపేద విద్యార్థులు ఈ చదువుల ద్వారానే దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు.జుఇవఎబ్‌అజవ దీత్ఖుఅప్త్ర

రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న వారిలో 95 శాతం మంది నిరుపేద విద్యార్థులేనని.. నామమాత్రపు ఫీజులు కట్టి, నాణ్యమైన ఇంజనీరింగ్ స్థాయి విద్యను డిప్లొమాలోనే వాళ్లు నేర్చుకుంటున్నారు. పాలిటెక్నిక్‌ను ఐటీఐలో కలపడం వల్ల అది తన స్టేటస్ కోల్పోతుందన్నారు హరీశ్ రావు. ఇప్పుడున్న విధానం ప్రకారం పాలిటెక్నిక్ పూర్తవగానే ఇంజనీరింగ్ సెకండియర్‌లో నేరుగా అడ్మిషన్ పొందే అవకాశం ఉంది. ఐటీఐలతో కలిపితే మళ్లీ ఇంటర్మీడియట్ చదివితే తప్ప ఇంజనీరింగ్ సీటు రాని దుస్థితి వస్తుందని విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఇంతటి పటిష్టమైన విద్యావ్యవస్థను తెలంగాణ విద్యాచట్టం పరిధి నుంచి తొలగించి, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి మార్చడం దారుణం. దీనివల్ల నిరుపేద విద్యార్థులు పాలిటెక్నిక్ చదువులకు దూరమై, వ్యవస్థ పూర్తిగా పతనమవుతుందని తెలిపారు. +వశీస్త్రత్ఖుజూష్త్రఅఎ =వటవతీవఅఎవ

భవిష్యత్తు గురించి అయోమయంలో విద్యార్థులు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇన్నాళ్లవుతున్నా నేటికి విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేడు. ఆ శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా చూస్తున్నా.. విద్యార్థుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. విద్యార్థులు, మేధావులతో ఎలాంటి ముందస్తు అభిప్రాయ సేకరణ చేపట్టకుండా, కనీస విధివిధానాలు కూడా బహిర్గతం చేయకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం వల్ల విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి అయోమయంలో పడ్డారు. రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన.. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలోకి విలీనం చేసే బిల్లును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# దౌత్యనీతి అంటే టీ20లే కాదు..

మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో టీ20 మాదిరి.. మీడియాకు స్వల్పకాలిక పరిణామాలను అందించాల్సిన అవసరం ఉంది. అయితే, వాస్తవ ప్రపంచంలో టెస్ట్ మ్యాచ్‌లూ ఉంటాయి. వాటి ఫలితాలు తక్కువ సమయంలో తేలిపోయేవి కావు. పశ్చిమాసియా యుద్ధం ఒక టీ20 మ్యాచ్‌లా ఉంటుందని అంతా భావించారు. కానీ అది ఏకంగా టెస్ట్ సిరీస్, అంతకంటే ఎక్కువ కాలం సాగే ప్రక్రియగా మారింది" అని పేర్కొన్నారు.

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు సమస్యలు, మార్కెట్ అంతరాయాలతో కూడిన నేటి అనిశ్చిత ప్రపంచంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల కోసం జైశంకర్ నాలుగు సూత్రాలను సూచించారు.

అంతరాయాల నుంచి తమను తాము కాపాడుకోవడం వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల ప్రాధాన్య అంశంగా ఉండాలని చెప్పారు. 'డి-రిస్కింగ్' తన అతి పెద్ద మంత్రమని పేర్కొన్నారు.

ఎక్కువ మంది భాగస్వాములు, అధిక సంఖ్యలో సరఫరా వనరులపై ఆధారపడాలని సూచించారు. ఎన్ని ఎక్కువ ఆప్షన్లు ఉంటే అంత సురక్షితంగా ఉంటారని తెలిపారు.

ప్రపంచ మార్కెట్లు తరచూ భౌగోళిక రాజకీయాల వల్ల ప్రభావితమవుతాయనే విషయాన్ని అంగీకరించాలన్నారు. ఇంధనం, ఎరువులు, రవాణా వంటివి దీనికి ఉదాహరణలని తెలిపారు.

అంతరాయాలు ఎప్పుడైనా కలగవచ్చని అంచనా వేసి.. ముందుగానే ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వైవిధ్యం పాటించి, పెట్టుబడులకు భద్రత కల్పించుకోవాలని చెప్పారు.

# సీఎం యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు..!

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కీలక నేతల భద్రతపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 52 మంది రాజకీయ నాయకులకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు సమకూర్చినట్లు సమాచారం. ఈ జాబితాలో సీఎం యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి సహా పలువురు నేతలు ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

ఒక్కో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధర రూ.10 లక్షలు ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీటిని పొందిన నేతల లిస్టులో 11 మంది రాష్ట్ర మంత్రులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని మరో 98 మంది నేతలు, ప్రముఖ వ్యక్తులకు వివిధ స్థాయిల్లో భద్రత కల్పించనున్నట్లు తెలిపాయి. మరోవైపు ఎన్నికల సన్నాహాల్లో భాగంగా వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిని, అభ్యర్థుల అవకాశాలను అంచనా వేయడానికి భాజపా (దీజీ) సర్వేలు నిర్వహిస్తోంది.

# డీఎస్సీలో అవకతవకలు జరగలేదు..

మొదటిపేజీ తరువాయి

"మెగా డీఎస్సీ ద్వారా మేం ఉద్యోగాలిస్తే.. 350 పిటిషన్లు వేశారు. ఎక్కడ నాకు పేరు వస్తుందోనన్న అసూయతో కుట్రలు చేశారు. దుష్ప్రచారాలు చేసి అడ్డుకోవాలని ప్రయత్నించారు. డీఎస్సీలో అవకతవకలు జరగలేదు. జరగనివ్వను. మెరిట్‌పైనే పోస్టులు ఇచ్చిన సంప్రదాయం మాది.

మంచి పనులు చేయాలంటే రాజకీయాల్లోనూ ప్రక్షాళన అవసరం. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాలి. ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ అరాచకాలను అందరూ చూశారు. విధ్వంసం, నేరాలు-ఘోరాలు నమ్ముకొని పనిచేసింది. నకిలీ మద్యం వల్ల 30వేల మంది చనిపోయిన పరిస్థితి. లక్షలాది మంది అనారోగ్యం బారినపడ్డారు. కలుషిత మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు" అని సీఎం మండిపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఓట్లడిగే ప్రసక్తే లేదు:

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్: నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.

# అక్రమ ఆయుధాల ముఠాపై దాడి.. అంతర్రాష్ట్ర నేరస్థుడి అరెస్టు





హైదరాబాద్: మల్కాజిగిరిలో అక్రమ ఆయుధాల ముఠాపై దాడులు నిర్వహించినట్లు సీపీ సుమతి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఒక అంతర్రాష్ట్ర నేరస్థుడిని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడించారు. "నిందితులు తక్కువ ధరకు బిహార్ నుంచి ఆయుధాలు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయించేందుకు ప్రణాళికను రచించారు. బొల్లారం పోలీసులతో కలిసి ఎస్‌వోటీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాం. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్ జిల్లా దయాల్‌పూర్‌కు చెందిన పర్భన్స్ కుమార్ అదుపులోకి తీసుకున్నాం. అతడు ప్రస్తుతం పటాన్‌చెరులోని బిహార్ బస్తీలో నివాసం ఉంటున్నాడు.

నిందితుడి వద్ద నుంచి రెండు 9 ఎంఎం పిస్టల్స్, 17 లైవ్ రౌండ్లు, 3 మ్యాగజైన్లు, డబుల్ బ్యారెల్ తపంచా, 2 లైవ్ రౌండ్లు స్వాధీనం చేసుకున్నాం. డ్రై గంజాయి, గంజాయి చాక్లెట్ల విక్రయ కేసులోనూ గతంలోనూ ఇతడు అరెస్ట్ అయ్యాడు. 2024లో చర్లపల్లి పోలీసులు పర్భన్స్ కుమార్‌పై ఎన్‌డీపీఎస్ కేసు నమోదు చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమ ఆయుధాల వ్యాపారంలోకి ప్రవేశించినట్లు దర్యాప్తులో తెలింది. అక్రమంగా తుపాకులు కలిగి ఉండటం తీవ్రమైన నేరం" అని సీపీ సుమతి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో లండన్ యూనివర్సిటీ క్యాంపస్

**హైదరాబాద్ ఆగస్టు 22 జన తెలంగాణ**
హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు లండన్ యూనివర్సిటీ కృషి చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి తెలిపారు.ఈ మేరకు లండన్ యూనివర్సిటీ సెనేట్ హౌస్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం అయింది.లండన్ యూనివర్సిటీలోని సెనేట్ హౌస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ అధికారులు కే. రామకృష్ణారావు,




జయేశ్ రంజన్‌లు పాల్గొన్నారు. లండన్ యూనివర్సిటీ ప్రతినిధులతో వారు సుదీర్ఘంగా సమావేశమయ్యారు.ఈ భేటీలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎల్ఎస్ఈ), స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎస్ఓఏఎస్)కు చెందిన ప్రతినిధి బృందాలు, ఇతర ప్రతినిధులు కూడా ఉన్నారు.హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు లండన్ యూనివర్సిటీ కృషి చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా వెల్లడించారు. యూనివర్సిటీకి చెందిన వివిధ స్కూళ్లు, విభాగాల ద్వారా విస్తృత స్థాయిలో విద్యా కోర్సులు, వివిధ విద్యా కార్యక్రమాలను అందించేలా ఈ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు వివరించారు.లండన్ యూనివర్సిటీకి చెందిన వివిధ విద్యా విభాగాలను ఒకే అకడమిక్ ఫెడరేషన్‌గా అనుసంధానించే విధంగా ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

# సర్కారు దూరదృష్టి... రాయదుర్గంలో భూముల ధర రికార్డు బ్రేక్

- **ప్లాట్ పీ1కు ఎకరాకు రూ.264 కోట్ల భారీ ధర**
- **ఇటీవల కాలంలో హైదరాబాద్‌లోనే అత్యధిక ధర ఇది**

**హైదరాబాద్ । ఆగస్టు 22 జన తెలంగాణ**
రాయదుర్గంలోని భూముల ధరలు మరోసారి రికార్డు సృష్టించాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన ఈ-వేలంలో ప్లాట్ నంబర్ పీ1 ఎకరా రూ.264 కోట్ల రికార్డు ధర పలికింది. హైదరాబాద్‌లో ఇప్పటివరకు ప్రభుత్వ సంస్థ నిర్వహించిన భూముల వేలంలో ఇదే అత్యధిక ధరగా నిలిచింది. మొత్తం 5.25 ఎకరాల భూమి విక్రయం ద్వారా టీజీఐఐసీకి రూ.1,386 కోట్ల ఆదాయం సమకూరింది.రాయదుర్గంలోని పీ1 ప్లాట్‌కు ఎకరాకు రూ.175 కోట్ల రిజర్వ్ ధర నిర్ణయించారు. అయితే, పోటాపోటీగా సాగిన వేలంలో చివరకు ఎకరాకు రూ.264 కోట్ల ధర పలికింది. ఇది రిజర్వ్ ధర కంటే దాదాపు 51 శాతం అధికమని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌పై ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు, జాతీయ స్థాయి డెవలపర్ల విశ్వాసం ఎంతగా పెరిగిందో ఈ వేలం ఫలితం స్పష్టం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. రాయదుర్గంలో భూముల విలువ వేగంగా పెరుగుతున్నదానికి ఈ వేలం మరో ఉదాహరణగా నిలిచిందని స్పష్టం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో టీజీఐఐసీ గత మేలో నిర్వహించిన వేలంలో ఎకరాకు రూ.237 కోట్లు పలికింది. కేవలం మూడు నెలల్లోనే ఆ రికార్డును అధిగమిస్తూ ఇప్పుడు పీ1 ప్లాట్‌కు ఎకరాకు రూ.264 కోట్ల ధర రావడం విశేషం. హైదరాబాద్‌లోని కీలక వ్యాపార ప్రాంతాలు, మౌలిక సదుపాయాలపై పెట్టుబడిదారుల ఆసక్తి మరింత పెరుగుతున్నదానికి ఇది నిదర్శనమని భావిస్తున్నారు.ఎంఎస్‌టీసీ ఈ-ఆక్షన్ వేదిక ద్వారా పూర్తి పారదర్శకంగా వేలం నిర్వహించారు. ప్రముఖ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ జేఎల్ఎల్ ప్రత్యేక ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా వ్యవహరించింది. జాతీయ స్థాయి ప్రముఖ డెవలపర్లు పోటీలో పాల్గొనడంతో వేలం అత్యంత పోటీతత్వంతో సాగింది. ఈ సందర్భంగా టీజీఐఐసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. శశాంక ఐఏఎస్ మాట్లాడుతూ.. పీ1 ప్లాట్ వేలం విజయవంతం కావడం తెలంగాణ భవిష్యత్తుపై డెవలపర్లకున్న విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఇది కేవలం భూమికి మంచి ధర రావడం మాత్రమే కాదని, పారదర్శకత, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్న తెలంగాణ అభివృద్ధి విధానానికి లభించిన గుర్తింపు అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి వ్యాపార, పెట్టుబడుల కేంద్రంగా వేగంగా ఎదుగుతున్నదని ఈ వేలం మరోసారి నిరూపించిందన్నారు. ఈ విజయానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు అందిస్తున్న దూరదృష్టితో కూడిన నాయకత్వమే కారణమని టీజీఐఐసీ కృతజ్ఞతలు తెలిపింది. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొంది. ఈ ఫలితాలతో హైదరాబాద్ దేశంలోని అగ్రశ్రేణి పెట్టుబడి కేంద్రాల సరసన మరింత బలంగా నిలిచిందని తెలిపింది.

# పవర్‌ఫుల్ తెలంగాణ కోసం పకడ్బందీ ప్రణాళికలు

- **విద్యుత్ కొరత లేని తెలంగాణే లక్ష్యం -- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ఆగస్టు 22, జన తెలంగాణ**
టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ మరియు ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆగస్టు 22, 23, 24 తేదీలలో నిర్వహించబడుతున్న ఈ ఎగ్జిబిషన్‌లో విద్యుత్ రంగానికి సంబంధించిన ఆధునిక పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, వినియోగదారుల సేవలు, భద్రతా ప్రమాణాలు విద్యుత్ సంస్థల విజయాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఐఏఎస్, ట్రాన్స్‌కో సీఎండీ డి. కృష్ణ భాస్కర్, ఐఏఎస్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్, ప్రాజెక్ట్స్ ఒ ఐటీ డైరెక్టర్ బి. శివాజీ, ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీ ఎన్. నర్సింహులు, కమర్షియల్ డైరెక్టర్ చక్రపాణి, ఫైనాన్స్ డైరెక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉప ముఖ్యమంత్రి టీజీఎస్పీడీసీఎల్ రూపొందించిన మస్కట్‌ను ఆవిష్కరించడంతో పాటు, సంస్థ సాధించిన విజయాలు, వినియోగదారుల సేవలు, సంస్కరణలు మరియు ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాలపై రూపొందించిన బ్రోచర్లను విడుదల చేశారు.మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగం అభివృద్ధికి నిరంతర



విద్యుత్ సరఫరా కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 18 వేల మెగావాట్లకు పైగా పెరిగినప్పటికీ ముందస్తు ప్రణాళికలు, బలమైన ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థల కారణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా 1912 టోల్ ఫ్రీ సేవలు, పవర్ అంబులెన్స్ వ్యవస్థ, సాంకేతిక ఆధారిత సేవలు, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను వివరించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా థర్మల్, సోలార్, హైడల్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్ రంగాల్లో భారీ ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఐఏఎస్ మాట్లాడుతూ, పవర్ ఎగ్జిబిషన్ నిర్వహణకు కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలో పీక్ డిమాండ్ అధికంగా ఉన్న సమయంలో కూడా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న విద్యుత్ సంస్థల పనితీరు ప్రశంసనీయమని అన్నారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లకు సందర్శకుల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.టీజీఎస్పీడీసీఎల్ చేపడుతున్న "వాక్ అలోంగ్ ది లైన్", "బస్తీబాట", "ప్రజాబాట", వినియోగదారుల సేవల విస్తరణ, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలు దేశంలోనే ఉత్తమ విద్యుత్ పంపిణీ సంస్థలుగా నిలిచే సామర్థ్యం కలిగి ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు.టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మాట్లాడుతూ, పవర్ ఎగ్జిబిషన్ నిర్వహణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం ప్రజల్లో విద్యుత్ రంగంపై అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఐటీఐ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులు, యువ ఇంజినీర్లు, సాంకేతిక రంగంలో ఆసక్తి ఉన్నవారికి విద్యుత్ వ్యవస్థ పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలు, వినియోగదారుల సేవల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశాన్ని ఈ ఎగ్జిబిషన్ కల్పిస్తుందని చెప్పారు.ఇళ్లలో, పరిశ్రమల్లో, వ్యవసాయ రంగంలో ప్రతిరోజూ వినియోగించే విద్యుత్ వెనుక ఉన్న సాంకేతిక వ్యవస్థ, ఉద్యోగుల కృషి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకునే చర్యలు, విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ఎగ్జిబిషన్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. విద్యుత్‌ను సురక్షితంగా వినియోగించడం, ప్రమాదాలను నివారించడం, వినియోగదారులకు అందుబాటులో ఉన్న డిజిటల్ సేవలు, సంస్థ చేపడుతున్న ఆధునికీకరణ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఈ ఎగ్జిబిషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, ఇంజినీర్లు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# టిపిసిసి క్రమశిక్షణా కమిటీకి మంత్రి కొండా సురేఖ గారి లేఖ

- **తనను, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అవమానకరంగా వ్యాఖ్యలు చేయిస్తున్న వారి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కమిటి ఛైర్మన్ మల్లు రవి గారికి విజ్ఞప్తి చేసిన మంత్రి**

**హైదరాబాద్ ఆగస్టు 22 జన తెలంగాణ**
టిపిసిసి క్రమశిక్షణా కమిటీ తనకు జారీ చేసిన నోటీసుకు ఇప్పటికే వివరణ సమర్పించినప్పటికీ, తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తుండటం పై అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వెనుక ఉండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న అసలు వ్యక్తులు ఎవరో నిష్పాక్షికంగా గుర్తించి, వారిపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి గారిని కోరుతూ మంత్రి సురేఖ లేఖ రాశారు. పార్టీ క్రమశిక్షణా కమిటీ విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగంగా విమర్శలు చేయడం, రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇవ్వడం, తనపై చర్యలు తీసుకోవాలని మీడియా ముందు డిమాండ్ చేయడం ద్వారా క్రమశిక్షణా కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా అనే అంశాన్ని కూడా కమిటీ పరిశీలించాలని మంత్రి సురేఖ కోరారు. "పార్టీ క్రమశిక్షణపై నాకు పూర్తి గౌరవం ఉంది. అదే సమయంలో, ఒక సీనియర్ బీసీ మహిళా నాయకురాలైన నాపై తీవ్ర మాటలతో సామూహిక దాడులు జరుగుతున్నప్పుడు పార్టీ నాయకత్వం మౌనం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నా రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇస్తూ, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మీడియా ముందుకు రావడం వెనుక ఉన్న ఉద్దేశాలను కూడా పార్టీ నాయకత్వం పరిశీలించాలి" అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.
పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి కట్టుబడి వున్న పార్టీ అని, ఆ విలువలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై పార్టీ క్రమశిక్షణా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ కోరారు.

### హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ఇంజినీర్ గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ రెడ్డి

**హైదరాబాద్ ఆగస్టు 22 జన తెలంగాణ**
హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) చీఫ్ ఇంజనీర్ గా ఎస్.భాస్కర్ రెడ్డి శనివారం రోజు మెట్రో రైల్ భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు సీఈ (ఎఫ్ఏసి)గా పని చేసిన వై.సాయప రెడ్డిని ప్రజారోగ్య శాఖకు ఈఎన్సీ (ఎఫ్ఏసి) గా బదిలీ చేసి ఆయన స్థానంలో హెచ్ఎంఆర్ఎల్ సీఈ గా భాస్కర్ రెడ్డి ని ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు భాస్కర్ రెడ్డి పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ (ఎఫ్ఏసి) గా ఉన్నారు. హెచ్ఎంఆర్ఎల్ లో బాధ్యతలు తీసుకున్న భాస్కర్ రెడ్డి ని సీనియర్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### పవర్ ఎగ్జిబిషన్--2026

**హైదరాబాద్, ఆగస్టు 22: జన తెలంగాణ**




టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా వేదికగా నిర్వహిస్తున్న పవర్ ఎగ్జిబిషన్--2026ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ ఒ ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఐఏఎస్ టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు బి. శివాజీ, డా. ఎం. నరసింహులు, కృష్ణా రెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.మూడు రోజుల పాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌లో విద్యుత్ రంగంలోని ఆధునిక సాంకేతికతలు, భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులు, స్మార్ట్ మీటరింగ్, ఈవీ ఛార్జింగ్ వ్యవస్థలు తదితర అంశాలను ప్రజలకు ప్రదర్శిస్తున్నారు.

# సీఎం అమెరికా పర్యటనను రద్దు రాజకీయ కక్షే.

**తెలంగాణ యువత భవిష్యత్తుతో రాజకీయాలా?**
**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞా న--నైపుణ్య కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలను అడ్డుకోవడం తగదు**
**రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం--రాష్ట్రాలు కలసి పనిచేయాలి**
**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**హైదరాబాద్, ఆగస్టు 22: జన తెలంగాణ**
తెలంగాణ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధితో ముడిపడిన అంశాలపై రాజకీయాలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞాన, నైపుణ్య, విద్యా, పరిశోధన, సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం నుంచి అడ్డంకులు ఎదురవుతున్నాయనే భావన కలగడం బాధాకరమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారి అమెరికా పర్యటనను రద్దు చేయడంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేపట్టిన అమెరికా పర్యటన



వ్యక్తిగత పర్యటన కాదని, తెలంగాణకు విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన అధికారిక పర్యటన అని స్పష్టం చేశారు."ప్రపంచ ప్రఖ్యాత విద్యా, నైపుణ్య, పరిశోధనా సంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడం, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలను పెంచడం, తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. అలాంటి లక్ష్యంతో చేపట్టిన పర్యటనకు రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించారనే భావన ప్రజల్లో కలగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు" అని మంత్రి అన్నారు.

## యువత భవిష్యత్తే ప్రాధాన్యం

రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కంటే రాజకీయ విభేదాలకే ప్రాధాన్యం ఇవ్వడం కేంద్రం పునరాలోచించాల్సిన విషయమని మంత్రి పేర్కొన్నారు.కేంద్రం--రాష్ట్రాల మధ్య రాజకీయ భేదాలు ఉండవచ్చని, అయితే రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు విషయంలో రాజకీయాలకు అతీతంగా సహకార ధోరణితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు."రాజకీయ కక్షలు ఉంటే రాజకీయ వేదికపై ఎదుర్కోవాలి. యువత భవిష్యత్తును, తెలంగాణ అభివృద్ధిని రాజకీయాలకు బలిచేయకూడదు" అని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.

## విద్యలో ...హైదరాబాద్ ఒక గొప్ప హబ్

హైదరాబాద్‌కు ఇప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ఐఐటీ హైదరాబాద్, ఐఎస్‌బీ, ఐఐఐటీ, నల్సార్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలు ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు.ఈ విద్యా విధానాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు, సాంకేతిక సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించాల్సిన అవసరం ఉందన్నారు."హైదరాబాద్‌లో ఉన్న విద్యా, మానవ వనరుల సామర్థ్యాన్ని ప్రపంచంతో అనుసంధానం చేయాలి. ప్రపంచస్థాయి సంస్థలు నగరానికి వస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధకులకు కొత్త అవకాశాలు, యువతకు అధిక నైపుణ్యాలు, ఉద్యోగార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని మంత్రి అడ్లూరి అన్నారు.

## విద్య నుంచి పెట్టుబడుల వరకు.. విస్తృత ప్రయోజనాలు

ముఖ్యమంత్రి అమెరికా పర్యటన ద్వారా విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, కృత్రిమ మేధ, సాంకేతికత, ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై చర్చలు జరగాల్సి ఉందని మంత్రి తెలిపారు.తెలంగాణలోని విద్యార్థులు, యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.
హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞాన--విద్య--నైపుణ్య--ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని కేవలం రాజకీయ కోణంలో చూడటం సంకుచిత దృక్పథమని మంత్రి అడ్లూరి విమర్శించారు.

## విదేశీ పర్యటనలకు స్పష్టమైన ప్రమాణాలు ఉండాలి

ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు చేపట్టే విదేశీ పర్యటనలకు అనుమతుల విషయంలో పారదర్శకమైన, స్పష్టమైన ప్రమాణాలు ఉండాలని మంత్రి అన్నారు. రాజకీయ విచక్షణకు తావులేని విధంగా వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.
"ఒకవైపు భారత్‌ను ప్రపంచ ఆర్థిక, జ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని చెబుతూ.. మరోవైపు రాష్ట్రాలు అంతర్జాతీయ పెట్టుబడులు, విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తుంటే వాటిని నిరుత్సాహపరచడం విరుద్ధ విధానం" అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి అంటే దేశ అభివృద్ధే

తెలంగాణ అభివృద్ధి అంటే భారతదేశ అభివృద్ధేనని మంత్రి అన్నారు. హైదరాబాద్ ఎదుగుదల అంటే దేశ ఆర్థిక, జ్ఞాన, నైపుణ్య సామర్థ్యం మరింత పెరగడమేనని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రపంచస్థాయి సంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను కేంద్రం ప్రోత్సహించాలే తప్ప నిరుత్సాహపరచకూడదన్నారు "ప్రపంచంతో పోటీ పడే యువతను తయారు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి విద్య, నైపుణ్యాలు, పరిశోధన, ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటాం" అని మంత్రి తెలిపారు.

## యువత కోసం రాజకీయాలకు అతీతంగా సహకరించాలి

రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు విషయంలో కేంద్రం--రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేయాలని మంత్రి కోరారు."తెలంగాణను ప్రపంచస్థాయి జ్ఞాన--విద్య--నైపుణ్య--ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రయత్నాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర యువత సంపూర్ణంగా అండగా నిలుస్తారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. తెలంగాణ యువత భవిష్యత్తుకు అడ్డంకులు కాకుండా అవకాశాలు కల్పించాలి" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

# మొక్కలు నాటే కార్యక్రమంతో తీజ్ వేడుకలు నిర్వహించిన IFSOWA తెలంగాణ చాప్టర్

**హైదరాబాద్, 22 ఆగస్టు జన తెలంగాణ**
"ఏక్ పెడ్ మా కే నామ్" (తల్లి పేరుతో ఒక మొక్క) అనే నినాదంతో, IFSOWA తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో వేణు కోత్వాల్గూడ ఎకో పార్క్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తీజ్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి IFSOWA అధ్యక్షురాలు



శ్రీమతి సీమా చౌహాన్, కార్యదర్శి శ్రీమతి సంయుక్త హిరేమఠ్, కోశాధికారి శ్రీమతి నమ్రతా నాయక్, సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి పద్మిని రెడ్డి నాయకత్వం వహించగా, ఇతర ×ఖీూాబౌూ సభ్యులు కూడా పాల్గొన్నారు.సభ్యులు ఉత్సాహంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, తమ తల్లుల గౌరవార్థం మొక్కలను అంకితం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.సంప్రదాయం, సంస్కృతి మరియు పచ్చదనాన్ని సమన్వయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిస్తూ, "పచ్చని రేపటి కోసం ఈ రోజే మొక్క నాటుదాం"లి అనే సందేశాన్ని అందించింది.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# కరీంనగర్ కార్పొరేషన్‌పై 'జెన్--జీ వాచ్‌డాగ్' నిఘా!

- అవినీతికి చెక్ పెట్టేందుకు 40--50 మందితో విజిలెన్స్ కమిటీ
- యువ లాయర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ఐటీ ప్రొఫెషనల్స్‌తో ప్రత్యేక బృందం
- అభివృద్ధి పనుల నుంచి టౌన్ ప్లానింగ్ అనుమతుల వరకు నిరంతర పర్యవేక్షణ
- ప్రజలకు నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం..
- ప్రధాన చౌరస్తాల్లో వాచ్‌డాగ్ నంబర్లు..

22ఏ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం..

- కొండా సుస్మిత వీధి రౌడీ లాగా మాట్లాడడం దారుణం..
- ప్రజల మధ్యన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి క్షమాపణ చెప్పాలి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ ఆగస్టు 22 జన తెలంగాణ**

కరీంనగర్: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నారు. నగరంలో తొలిసారిగా యువతను భాగస్వామ్యం చేస్తూ లి'జెన్--జీ విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీ'లిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ మైత్రి హోటల్‌లో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో రాజేందర్‌రావు ఈ కీలక ప్రకటన చేశారు.

## అవినీతిపై ప్రజలే 'వాచ్‌డాగ్'

నగరపాలక సంస్థలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇంజనీరింగ్ పనులు, టౌన్ ప్లానింగ్ వ్యవహారాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా 40 నుంచి 50 మందితో ప్రత్యేక విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీని ఏర్పాటు చేస్తామని రాజేందర్‌రావు తెలిపారు. ఈ కమిటీలో యువ లాయర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ఐటీ ప్రొఫెషనల్స్‌తో పాటు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువతను ఎంపిక చేస్తామని చెప్పారు. "అవినీతిని చూస్తూ ఊరుకునే పరిస్థితి ఇక ఉండదు. ప్రజల డబ్బుతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి లెక్క ఉండాలి. ప్రతి పనిపై ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలి" అని రాజేందర్‌రావు స్పష్టం చేశారు.

## ఆర్టీఐతో సమాచారం.. క్షేత్రస్థాయిలో తనిఖీలు

నగరపాలక సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఆర్టీఐ ద్వారా సేకరించి, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు. ఏ డివిజన్‌లో ఏ పని మంజూరైంది? ఎంత నిధులు కేటాయించారు? టెండర్ విలువ ఎంత? పనులు ఎక్కడ జరుగుతున్నాయి? నాణ్యత ఎలా ఉంది? బిల్లులు ఎలా చెల్లించారు? వంటి అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. పేపర్లపై ఒకలా.. క్షేత్రస్థాయిలో మరోలా ఉండే పరిస్థితులకు చెక్ పెట్టడమే వాచ్‌డాగ్ కమిటీ లక్ష్యమని పేర్కొన్నారు.

## టౌన్ ప్లానింగ్‌పై ప్రత్యేక నిఘా

కరీంనగర్ నగరంలో పెద్ద పెద్ద కాంప్లెక్సులు, వాణిజ్య భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన అనుమతులపై కూడా వాచ్‌డాగ్ కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాజేందర్ రావు తెలిపారు. సాంక్షన్‌డ్ ప్లాన్, నిర్మాణం జరిగిన తీరు, అనుమతులకు విరుద్ధంగా డివియేషన్లు ఉన్నాయా? తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని చెప్పారు. "అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి అనే పరిస్థితి ఉండకూడదు. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలి" అన్నారు.

## 'చైన్ గ్యాంగ్' వ్యవహారాలపైనా నిఘా



నగరపాలక సంస్థలో చైన్‌మెన్‌లు, డ్రైవర్లు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరుల ద్వారా అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని రాజేందర్‌రావు పేర్కొన్నారు. అలాంటి ఆరోపణలు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, మధ్యవర్తిత్వ వ్యవహారాలపై కూడా వాచ్‌డాగ్ కమిటీ దృష్టి సారిస్తుందని చెప్పారు. "ఎవరైనా అధికారిక వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే.. ఆ వ్యవహారాన్ని కూడా పరిశీలిస్తాం. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ వ్యవహారాన్నీ వదిలిపెట్టం" అని అన్నారు.

## ఏసీబీ తలుపు తట్టడం ఆందోళనకర పరిణామం

ఇటీవల నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాజేందర్‌రావు స్పందించారు. "టౌన్ ప్లానింగ్ విభాగం వద్దకు ఏసీబీ అధికారులు వచ్చే పరిస్థితి ఏర్పడిందంటే.. అక్కడ సమస్య ఎంత తీవ్రమైనదో ప్రజలు అర్థం చేసుకోవాలి. అవినీతికి తావులేని వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉంది" అన్నారు.

## ప్రధాన చౌరస్తాల్లో 'వాచ్‌డాగ్' నంబర్లు

ప్రజలు నగరపాలక సంస్థ అధికారులతో లేదా టౌన్ ప్లానింగ్ విభాగంతో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే సమాచారం అందించేలా ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తామని రాజేందర్‌రావు తెలిపారు. వాచ్‌డాగ్ కమిటీ సభ్యుల సంప్రదింపు నంబర్లను నగరంలోని ప్రధాన చౌరస్తాల్లో హోర్డింగుల ద్వారా ప్రదర్శిస్తామని చెప్పారు. అవసరమైన హోర్డింగుల ఏర్పాటుకు తన సొంత ఖర్చుతో ముందుకు వస్తానని తెలిపారు. వెలిచాల ప్రజా కార్యాలయం ద్వారా కూడా ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. అలాగే ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## 'క్లీనింగ్ ఆపరేషన్'కు శ్రీకారం

నగరపాలక సంస్థలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యవహారాలను గుర్తించి, వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా 'క్లీనింగ్ ఆపరేషన్' నిర్వహిస్తామని రాజేందర్‌రావు ప్రకటించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన విధానాలను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## బీఆర్ఎస్ కంటే బీజేపీ పాలనలో అవినీతి ఎక్కువ..

కరీంనగర్ నగరపాలక సంస్థలో గత బీఆర్ఎస్ పాలకుల కంటే ప్రస్తుతం బీజేపీ పాలకుల హయాంలో అవినీతి వ్యవహారాలు మరింత పెరిగినట్లు తమకు సమాచారం వస్తోందని రాజేందర్‌రావు ఆరోపించారు. "ఎవరు అధికారంలో ఉన్నా అవినీతికి కాంగ్రెస్ వ్యతిరేకమే. ప్రజల డబ్బు దుర్వినియోగం కాకూడదు. పాలకులు మారినా వ్యవస్థలో పారదర్శకత రావాలి" అన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రగతి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా అందించడంతో పాటు పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదు

మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను రాజేందర్‌రావు తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేకపోయినా ముఖ్యమంత్రి, మంత్రిపై అనుచితంగా విమర్శలు చేయడం సరికాదన్నారు. "రెండు మూడు సార్లు ఇదే విధంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మాత్రం సహించేది లేదు. ప్రజల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సుస్మిత క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

## 22ఏ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం

కరీంనగర్‌లో 22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాలకు సంబంధించి దాదాపు 140 సర్వే నంబర్లలో సుమారు వెయ్యి ఎకరాల వరకు భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లినట్లు బాధితులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పిల్లల చదువులు, వివాహాలు, ఇతర అవసరాలకు కూడా డబ్బు సమకూర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈసమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సుమారు 300 మంది బాధితులను వెలిచాల ప్రజా కార్యాలయానికి పిలిపించి వారి సమస్యలను స్వయంగా విన్నానని రాజేందర్‌రావు తెలిపారు. అనంతరం సమస్య పరిష్కారం కోసం జగిత్యాలకు వెళ్లి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశానని చెప్పారు. మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. 22ఏ సమస్యపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో రెండుసార్లు మాట్లాడానని రాజేందర్‌రావు తెలిపారు. కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారని, ఈ అంశంపై సీసీఎల్ఏ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారని చెప్పారు. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్థాయిలో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయి. అతి త్వరలోనే 22ఏ బాధితులకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ఉంది" అని రాజేందర్‌రావు అన్నారు.

## వేల ఎకరాల భూముల చిక్కుముడి విప్పుతాం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లాయని రాజేందర్‌రావు ఆరోపించారు.

ఆ సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించి బాధితులకు ఉపశమనం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. '22ఏ సమస్య పరిష్కారమైతే వేలాది కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యను కేవలం ఒక భూ సమస్యగా చూడడం లేదు.. కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన సమస్యగా చూస్తున్నాం. పరిష్కారం లభించే వరకు బాధితులకు అండగా ఉంటాం" అని రాజేందర్‌రావు స్పష్టం చేశారు.

## కొత్త రాజకీయ కార్యాచరణకు నాంది

కరీంనగర్ కార్పొరేషన్‌లో అవినీతిని అరికట్టేందుకు యువత, ఆర్టీఐ కార్యకర్తలు, న్యాయవాదులు, ఐటీ నిపుణులను కలుపుకొని 'జెన్--జీ వాచ్‌డాగ్' ఏర్పాటు చేస్తామన్న వెలిచాల రాజేందర్‌రావు ప్రకటన రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిసోప్రజలు ఫిర్యాదు చేయడం మాత్రమే కాదు.. ప్రజల తరఫున వ్యవస్థను పరిశీలించే ఒక పౌర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నది ఈ కొత్త కాన్సెప్ట్ లక్ష్యం అని రాజేందర్‌రావు పేర్కొన్నారు. "అవినీతిని ప్రశ్నించే గొంతుకకు భయపడాల్సిన అవసరం లేదు.. అవినీతి చేసే వారే భయపడాలి. కరీంనగర్‌ను పారదర్శకమైన, బాధ్యతాయుతమైన నగరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, ఆకుల నందిని ఉదయ్‌విక్రమ్ సికిందర్, కళ్లేపల్లి శారద బాలరాజు, గంట శ్రీనివాస్ సర్పంచులుకమలాకర్ గౌడ్, తిరుపతిరెడ్డి బోగొండ ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకరుజగ్గానీ కనకయ్య, ఎండి ఖాజా రావనవేని సంపత్, కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్ మూల కృష్ణారెడ్డి,గసికంటి కుమార్, సముద్రాల రమణారావు, వేల్పుల వెంకటేష్ అనంతుల రమేష్ జల్లోజు శ్రీనివాస్ పత్యం రాజేష్, వేముల శ్రీనివాసు, సలీం తిప్పారపు శ్రీనివాస్, కపిల్ మాధవ్,కనకరాజు, వెలిచాల యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, గండి గణేష్ ఉపసర్పంచ్ కాశీపాక రాకేష్, సలీం, చిందం శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకుడు కోహెడ వేణు, మీసా రమాదేవి కర్రె పావని, పోరండ్ల రమేష్ సత్తినేని

# గచ్చిబౌలిలో భవనం కూలిన ఘటన.. తెలంగాణ ఫైర్ డిపార్ట్‌మెంట్ ముమ్మర సహాయక చర్యలు

**హైదరాబాద్ ఆగస్టు 22 జన తెలంగాణ**

హైదరాబాద్: గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న జీం6 భవనం ఈరోజు మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో కూలిపోయింది. ఈ ఘటనలో పక్కనే ఉన్న భవనం కూడా దెబ్బతినడంతో కొంతమంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే తెలంగాణ ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ సిబ్బంది అప్రమత్తమై, రెస్క్యూ బృందాలు, ప్రత్యేక పరికరాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లిష్ట పరిస్థితుల మధ్య ఫైర్ అండ్ రెస్క్యూ సిబ్బంది విస్తృతంగా గాలింపు, సహాయక చర్యలు చేపట్టారు. అత్యాధునిక రెస్క్యూ పరికరాల్లో భాగమైన విక్టిమ్ లొకేషన్ కెమెరాను వినియోగించి శిథిలాల కింద బాధితులు ఉన్న ప్రాంతాలను గుర్తించారు. సహాయక చర్యల్లో భాగంగా శిథిలాల కింద ఇద్దరు మృతులను గుర్తించి వెలికితీశారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను రీజినల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్‌రావు నేతృత్వంలో జిల్లా ఫైర్ అధికారులు, అసిస్టెంట్ జిల్లా ఫైర్ అధికారులు, స్టేషన్ ఫైర్ అధికారులు, ఫైర్ అండ్ రెస్క్యూ సిబ్బంది నిర్వహించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ గాలింపు చర్యలను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిరంతరం శ్రమించారు. కూలిన నిర్మాణం పక్కనే ఉన్న భవనాన్ని కూడా ప్రభావితం చేయడంతో అక్కడి నివాసితుల భద్రతకు ఫైర్ అధికారులు ప్రాధాన్యత ఇచ్చారు. ముందుజాగ్రత్త చర్యగా రాత్రి సమయంలో ప్రభావిత భవనాల్లో ఉండవద్దని నివాసితులకు సూచించి, వారికి అవసరమైన భద్రతా సూచనలు అందించారు. జీహెచ్ఎంసీ అధికారులు రేపు భవనం స్థిరత్వాన్ని పరిశీలించనున్నారు. భవనం నివాసానికి సురక్షితంగా ఉందని జీహెచ్ఎంసీ నిర్వహించే స్థిరత్వ అంచనాలో నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే ప్రభావిత భవనంలోకి తిరిగి వెళ్లాలని రీజినల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్‌రావు నివాసితులకు సూచించారు. తెలంగాణ ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ శాఖ సంబంధిత అధికారులు, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ సంఘటనా స్థలంలో సహాయక, రెస్క్యూ చర్యలను కొనసాగిస్తోంది. నివాసితుల భద్రతను నిర్ధారించడంతో పాటు రెస్క్యూ, సహాయక చర్యలను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతోంది. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న జిల్లా ఫైర్ అధికారులు, అసిస్టెంట్ జిల్లా ఫైర్ అధికారులు, స్టేషన్ ఫైర్ అధికారులు, ఫైర్ అండ్ రెస్క్యూ సిబ్బందిని తెలంగాణ ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్ శాఖ డీజీ అభినందించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్పందించడం, ప్రత్యేక పరికరాలను వినియోగించడం, క్లిష్ట పరిస్థితుల్లోనూ నిరంతరాయంగా సహాయక చర్యలు చేపట్టిన సిబ్బంది అంకితభావాన్ని ప్రశంసించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 27న ఇందిరా పార్క్ వద్ద TGEJAC ధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 22:**




ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ు+జుజీూజ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 27, 2026న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ు+ూ'ం హైదరాబాద్ జిల్లా శాఖ పిలుపునిచ్చింది. శనివారం TGO భవన్‌లో TGOμs హైదరాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ు+ూ'ం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ మాట్లాడుతూ, హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు ఆగస్టు 27న జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగుల హక్కులు, ఆర్థిక ప్రయోజనాలు, పెన్షన్ భద్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వివిధ శాఖల ఉద్యోగులను సమన్వయం చేయడం, విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

ప్రధాన డిమాండ్లు:

- వెంటనే అమలు చేయాలి.
- పెండింగ్‌లో ఉన్న 6 విడతల ణూ, ణ=లను వెంటనే విడుదల చేయాలి.
- జూూను రద్దు చేసి ూూను పునరుద్ధరించాలి.
- నూతన జునూను సమర్థవంతంగా అమలు చేయాలి.
- పరిధిలో పనిచేస్తున్న అన్ని ప్రాంతీయ ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని విధానాన్ని వర్తింపజేయాలి.
- హైదరాబాద్ జిల్లా వార్షిక మెంబర్‌షిప్ డ్రైవ్--2026ను విజయవంతం చేయాలి.

హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఆగస్టు 27న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు భారీ సంఖ్యలో హాజరై, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సంఘీభావంగా నిలవాలని ు+ూ'ం హైదరాబాద్ జిల్లా శాఖ కోరింది.

ఈ సమావేశంలో జి. ఆశన్న, ఎన్.జి.ఎల్. రెడ్డి, వెంకటరమణ, డాక్టర్ ఎం. సురేందర్, ఎ. రాజేందర్, ఎం. శ్రీనివాసులు, రాధాకృష్ణ, డాక్టర్ సునీత జోషి, జి. ప్రభాకర్, విద్యాసాగర్, పేరయ్య, డాక్టర్ బి. కుమార్, డాక్టర్ జి. గాయత్రీ దేవి, వి. స్వప్నిల్, చాంద్ బాషా, గౌస్, షౌకత్ హుస్సేన్, ఎం. రవీందర్, వివేకానంద రెడ్డి, బి. జ్యోతి, టి.వి. సరస్వతి, డాక్టర్ వి. సాయిబాబా, జి.ఎస్. చంద్రజ్యోతి, పూనం తదితరులు పాల్గొన్నారు.

....హైదరాబాద్ జిల్లా శాఖ

# ప్రజారాజ్యంలో కలిసి పనిచేశాం

- చిరంజీవితో నా అనుబంధం ప్రత్యేకం..
- మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో వెలిచాల రాజేందర్‌రావు

**కరీంనగర్ ఆగస్టు 22 జన తెలంగాణ**

## చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు వేడుకలు

కరీంనగర్: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా జరిగాయి. శనివారం మైత్రి హోటల్‌లో చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్‌రావు కేక్ కట్ చేసి చిరంజీవి అభిమానులకు స్వీట్లు తినిపించారు. అనంతరం అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లతో కలిసి



మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవితో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. ప్రజారాజ్యం పార్టీలో ఉన్న సమయంలో చిరంజీవితో కలిసి పనిచేశామని, ఆ రోజుల్లో తమ మధ్య మంచి సాన్నిహిత్యం ఏర్పడిందని గుర్తుచేశారు. "చిరంజీవితో నాకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉంది. ప్రజారాజ్యం పార్టీలో కలిసి పనిచేశాం. ఆయనతో మా కుటుంబానికి కూడా మంచి అనుబంధం ఉంది" అని రాజేందర్‌రావు అన్నారు.

మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో రాబోయే రోజుల్లో మరింతగా రాణించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చిరంజీవి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ మెగాస్టార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, ఆకుల నందిని ఉదయ్, ఇక్రమ్ సికిందర్, కళ్లేపల్లి శారద బాలరాజు, గంటమిడిదొడ్డి కపిల్ మాధవ,గాలిపెల్లి కుమార్ శ్రీనివాసు రావనవేని సంపత్, సముద్రాల రమణారావు, జల్లోజు శ్రీనివాస్, పత్యం రాజేష్, వేముల శ్రీనివాసు, సలీం తిప్పారపు శ్రీనివాస్, కనకరాజు, కాసారపు కిరణ్ కుమార్, గండి గణేష్ రాకేష్, సలీం, కోహెడ వేణు, మీసా రమాదేవి కర్రె పావని, పోరండ్ల రమేష్ సత్తినేని శ్రీకాంత్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతను చాటుకున్న గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు

**పెద్దపల్లి ఆగస్టు 22 జన తెలంగాణ**




ఇటీవల బసంత్ నగర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ లోని ఒక్క ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దపల్లి జిల్లాలోని చీకురాయికి చెందిన పింకాశి సతీష్ కుటుంబాన్ని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పరామర్శించడం జరిగింది. వారి భార్య కుమారుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తదుపరి గాయత్రి విద్యానికేతన్,గాయత్రి జూనియర్ కళాశాల గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు నుండి సేకరించిన విరాళాల 32,000 రూపాయలను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా పింకాశి సతీష్ కు అందజేయడం జరిగింది. వారి భార్య కుమారుడి పరిస్థితి చాలా విషమంగా ఉందని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 23, 2026

# వర్షాకాలంలో కిడ్నీ, యూరినరీ సమస్యలు..

## డాక్టర్లు చెబుతున్న నివారణ మార్గాలు ఇవే



**వర్షాకాలం వేడి నుండి రిలీఫ్ ఇచ్చినప్పటికీ మారుతున్న వాతావరణం మన ఆరోగ్య దినచర్యపై కూడా ప్రభావం చూపుతుంది. వాటిలో ఒకటి వర్షాకాలంలో దాహం. వేసవిలో ఉన్నంత దాహం వర్షాకాలంలో అనిపించదు. కాబట్టి చాలామంది తక్కువ నీరు తాగుతారు. ఇలా చేయడం వల్ల కిడ్నీల్లో రాళ్లు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. చల్లని వాతావరణంలోనూ శరీరానికి తగినంత నీరు అందడం చాలా అవసరమని సూచిస్తున్నారు.**









**"వర్షాకాలంలో దాహం తక్కువగా వేయడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే రోజూ తగినంత నీరం తాగకపోతే కిడ్నీల్లో రాళ్లు, మూత్రనాళ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని మహారాష్ట్ర డోంబివలిలోనిూx మీా హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ట్రాన్స్ సర్జన్ డాక్టర్ వివేక్ జాధవ్ హెచ్చరిస్తున్నారు."**

### కిడ్నీల్లో రాళ్లు ఉంటే లక్షణాలు..

- వీపు లేదా పక్క భాగంలో తీవ్రమైన నొప్పి
- మూత్రం పోసేయంలో మంట లేదా నొప్పి
- మూత్రంలో రక్తం లేదా దుర్వాసన
- తరచూ మూత్ర విసర్జన
- జ్వరం, చలి, వికారం

### కిడ్నీరాళ్లు ఏర్పడకుండా ఎలా నివారించాలి?

- రోజుకు 2 నుంచి 3 లీటర్ల శుభ్రమైన నీరు తాగాలి.
- ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవాలి
- వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, పొడి కాటన్ లో దుస్తులు ధరించాలి
- కలుషిత నీరు, జంక్ ఫుడ్, అధిక ఉప్పు తీసుకోవడం తగ్గించాలి
- తాజా ఆహారం, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి

**వర్షాకాలంలో చల్లగా ఉందని నీరు తగ్గించడం అనేది చిన్న విషయం కాదు. సరైన నీటి అలవాటు, పరిశుభ్రత, సమయానికి చికిత్సతో కిడ్నీలు, మూత్ర వ్యవస్థను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చంటున్నారు డాక్టర్లు.**



వర్షాకాలం వేడి నుంచి రిలీఫ్ ఇచ్చినప్పటికీ మారుతున్న వాతావరణం మన ఆరోగ్య దినచర్యపై కూడా ప్రభావం చూపుతుంది. వాటిలో ఒకటి వర్షాకాలంలో దాహం. వేసవిలో ఉన్నంత దాహం వర్షాకాలంలో అనిపించదు. కాబట్టి చాలామంది తక్కువ నీరు తాగుతారు. ఇలా చేయడం వల్ల కిడ్నీల్లో రాళ్లు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు (ఖు×) వచ్చే ప్రమాదం పెరుగుతుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. చల్లని వాతావరణంలోనూ శరీరానికి తగినంత నీరు అందడం చాలా అవసరమని సూచిస్తున్నారు. వర్షాకాలంలో కిడ్నీ సమస్యలు, నివారణ మార్గాలపై డాక్టర్లు చెబుతున్న సలహాలు సూచనల గురించి తెలుసుకుందాం.

వర్షాకాలంలో దాహం తక్కువగా వేయడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే రోజూ తగినంత నీరు తాగకపోతే కిడ్నీల్లో రాళ్లు, మూత్రనాళ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని మహారాష్ట్ర డోంబివ్లిలోని ూ×మీా హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ ,ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ వివేక్ జాధావ్ హెచ్చరిస్తున్నారు.

కిడ్నీలో రాళ్లు ఉంటే లక్షణాలు..
వీపు లేదా పక్క భాగంలో తీవ్రమైన నొప్పి
మూత్రం సమయంలో మంట లేదా నొప్పి
మూత్రంలో రక్తం లేదా దుర్వాసన
తరచూ మూత్ర విసర్జన
జ్వరం, చలి, వికారం

కిడ్నీరాళ్లు ఏర్పడకుండా ఎలా నివారించాలి?
రోజుకు 2నుంచి 3 లీటర్ల శుభ్రమైన నీరు తాగాలి.
ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవాలి
వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, పొడి కాటన్ లోదుస్తులు ధరించాలి
కలుషిత నీరు, జంక్ ఫుడ్, అధిక ఉప్పు తీసుకోవడం తగ్గించాలి
తాజా ఆహారం, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి
వర్షాకాలంలో చల్లగా ఉందని నీరు తగ్గించడం అనేది చిన్న విషయం కాదు. సరైన నీటి అలవాటు, పరిశుభ్రత, సమయానికి చికిత్సతో కిడ్నీలు ,మూత్ర వ్యవస్థను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చంటున్నారు డాక్టర్లు.

**గమనిక: ఈ ఆర్టికల్ లో చెప్పిన చిట్కాలు, సూచనలు కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే వీటిని డాక్టర్ సలహాగా తీసుకోకూడదు. సమస్యలు ఉంటే డాక్టర్ ను సంప్రదించాలి.**

---

# రోజు వాకింగ్ చేస్తున్నా

## షుగర్ కంట్రోల్ అవ్వట్లేదా..?

### పది నిమిషాలు ఇలా చేస్తే..!




**షుగర్ వ్యాధి ఈరోజుల్లో కామన్ అయిపోతుంది. దాదాపు ప్రతి ఇంట్లో ఓ షుగర్ పేషెంట్ ఉన్నారని అనడానికి ఎలాంటి అతిశయోక్తి లేదు. వయస్సు సంబంధం లేకుండా పిల్లలు, పెద్దలు అందరిలో కనిపిస్తోంది షుగర్ వ్యాధి. షుగర్ కంట్రోల్ అవ్వాలంటే డైట్, ట్రీట్మెంట్ తో పాటు అందరూ తప్పకుండా చేసేది వాకింగ్. అయితే.. ప్రతి రోజు వాకింగ్ చేస్తున్నా షుగర్ కంట్రోల్ అవ్వట్లేదని కొంతమంది కంప్లైంట్ చేస్తున్నారు.. ఇలాంటి వారు కేవలం వాకింగ్ మాత్రమే కాకుండా ఫిట్ నెస్, మజిల్ గ్రోత్ మీద కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని అంటున్నారు డాక్టర్లు.**









**"రక్తంలో గ్లూకోజ్ ను తొలగించడంలో స్కెలిటల్ మజిల్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయని అంటున్నారు డాక్టర్లు. ముఖ్యంగా 40 ఏళ్ల దాటాక మజిల్ సైజ్ క్రమంగా తగ్గుతూ వస్తుంది.. ఎక్కడ ఎక్కువగ కూర్చోవడం వల్ల బాడీలో గ్లూకోజ్ రెగ్యులేట్ చేసే పవర్ పై ప్రభావం పడుతుంది. అందుకే, క్రమం తప్పకుండా నడకతో పాటు, బలాన్ని పెంచే ఒక చిన్న వ్యాయామం చేస్తే మంచిదని అంటున్నారు డాక్టర్లు."**

### రెసిస్టెన్స్ ట్రైనింగ్:

రెసిస్టెన్స్ ట్రైనింగ్ అంటే.. కండరాలు ఏదో ఒక బరువును తట్టుకునేలా చేయడం. ఇంటిలో ఏదైనా వస్తువులు ఎత్తడం, పట్టుకోవడం లాంటి వ్యాయామాలు ఉంటాయి. ఈ విధంగా కండరాలకు శిక్షణ ఇచ్చినప్పుడు, అవి కేవలం బలంగా మారడమే కాకుండా, గ్లూకోజ్, ఇన్సులిన్ కు మరింత చురుకుగా స్పందించగలవని, దీని ప్రభావం ఒకే సెషన్ తర్వాత ఒక పూర్తి రోజు పాటు కొనసాగగలదని అంటున్నారు డాక్టర్లు.

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవ్యక్తులపై జరిపిన ప్రయోగాలకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... ఈ డేటా ప్రకారం, కేవలం రెసిస్టెన్స్ ట్రైనింగ్ మాత్రమే దాదాపు మూడు నెలల పాటు చేస్తే... ఎహెూ1ఎని గణనీయంగా తగ్గించగలని తేలింది.

### చైర్ స్టాండ్స్:

**కుర్చీలోంచి లేచి నెమ్మదిగా తిరిగి కూర్చోండి. మీ తొడలు పనిచేస్తున్నట్లు మీకు సహాయపడేసంత సేపు ఇది కంటిన్యూ చేయండి.**

### ప్లాంక్స్:

**ప్లాంక్ అంటే శరీరాన్ని కదల్చకుండా, స్థిరంగా ఉంచడం. మీకు సౌకర్యవంతంగా ఉన్నంత సేపు ఈ వ్యాయామం చేయండి.**

### 10 నిమిషాలు వ్యాయామం సరిపోతుందా?




కేవలం 10 నిమిషాలు వ్యాయామం చేస్తే షుగర్ కంట్రోల్ అవుతుందని అనుకోవద్దు. ఇది పూర్తి పరిష్కారం కాదు. వాకింగ్, డైట్ ఎలా... ఇది కూడా ఒక అలవాటులా చేసుకోవాలని సూచిస్తున్నారు డాక్టర్లు. రోజూ వాకింగ్ చేసేవారు దానికి తోడు పది నిమిషాలు వ్యాయామం చేస్తే బెటర్ రిజల్ట్స్ ఉంటుందని అంటున్నారు డాక్టర్లు.

**అందుకే షుగర్ కంట్రోల్ అవ్వాలంటే వాకింగ్ మాత్రమే ఏకైక పరిష్కారం కాకపోవచ్చు. నడక ఉపయోగకరమే, కానీ కండరాలు వాటి బలాన్ని, పనితీరును కాపాడుకోవడానికి వ్యాయామం అవసరమని అంటున్నారు డాక్టర్లు.**

---

# వర్షాకాలం..

## వేడిచేసి వడకట్టిన మంచి నీళ్లే తాగాలి



క్లోరినేషన్ సరిగా చేయని మంచినీళ్లు, డ్రైనేజ్ సిస్టమ్ పాడైతే, ఆ కెనాల్స్ కు దగ్గరలో ఉన్న బోర్ వేల్స్ వాటర్ పొల్యూట్ అవుతాయి. ఈ నీళ్లలో సూక్ష్మ జీవులు ఉంటే వాంతులు విరేచనాలు అవుతాయి. పొల్యూట్ వాటర్ తాగినప్పుడు వాంతులు లేదా విరేచనాలు అయినప్పుడు జ్వరం లేకుంటే ఆ నీళ్లలో కెమికల్స్ కలిసినట్లుగా గుర్తించాలి. జ్వరం ఉంటే వాటర్ పొల్యూషన్ వల్ల బ్యాక్టీరియా లేదా వైరస్ బాడీలోకి ఎంటరైనట్లు గుర్తించాలి. పొల్యూట్ అయిన వాటర్ తాగితే కామెర్లు కూడా వస్తాయి. ఫ్యామిలీలో ఎవరికైనా వాంతులు, విరేచనాలు అవుతుంటే తాగే మంచినీళ్లు ఎలా ఉన్నాయో టెస్ట్ చేసుకోవాలి.నల్లానీళ్లను వానాకాలంలో కాచి చల్లార్చిన తర్వాతే తాగాలి. ఔషధవతీ

హెర్బల్ వాటర్ ప్యూరిఫికేషన్

పొల్యూట్ అయిన నీళ్లను హెర్బల్ ప్యూరిఫికేషన్ చేసుకోవచ్చు. నీళ్ల బిందెలో రాత్రి పూట చిల్ల గింజలు వేసి ఉంచితే తెల్లారే సరికల్లా నీళ్లు ప్యూరిఫై అవుతాయి. చిల్ల గింజలు లేకపోతే జల్ జీరా చేసుకోవాలి. మరిగే నీళ్లలో జీలకర్ర వేసిన తర్వాత బిందెను పొయ్యి మీద నుంచి దించాలి. చల్లారిన తర్వాత ఆ నీళ్లు తాగాలి.

డికాషన్

ఈ సీజన్ లో సాధారణ జ్వరం వస్తే గోరు వెచ్చని డికాషన్ తాగాలి. శొంఠి, తిప్పతీగ, నేలవేముతో డికాషన్ చేసుకోవచ్చు. ఈ డికాషన్ని అరకప్పు చొప్పున రోజుకు రెండు నుంచి మూడుసార్లు తాగాలి.

# క్షమించడం బలహీనత కాదు..

## శక్తివంతమైన బలం: మీ ఆలోచనా విధానాన్ని మారుస్తుంది!

సక్సెస్ కావడానికి దుర్మార్గపు పనులు చేసే సొసైటీలో మనం బతుకుతున్నాం. ఇక్కడ ఎవరి స్వార్థం కోసం వాళ్లే పని చేస్తుంటారు. ఇలాంటి లోకంలో క్షమించడం అనేది బలహీనతగా, పిరికితనంగా పరిగణిస్తుంటారు చాలామంది. ఎందుకంటే 'ఎదురు తిరగండి. శిక్షించండి. పగ తీర్చుకోండి' ఈ మాటలు చెప్పేవాళ్లే ఎక్కువమంది!

**క్షమించడమే బలం**

ఈ ప్రపంచంలో రెండు రకాల శక్తులు ఉన్నాయి. ఒక శక్తి ద్వేషించడానికి, చంపడానికి, బాధపెట్టడానికి, గాయపర్చడానికి, నాశనం చేయడానికి కాగా, మరో శక్తి ప్రేమించటానికి, క్షమించటానికి, నయం చేయడానికి ఉంది. అవును! మనం ప్రేమించటానికి భయపడకూడదు. ఎందుకంటే... దీనికి ధైర్యం అవసరం. అలాగే, క్షమించటానికి కూడా అంతే ధైర్యం కావాలి. క్షమించటం బలహీనతకు, అమాయకత్వానికి సంకేతం కాదని.. నిజం చేయాలంటే, దీనికి ధైర్యం, దానిపై ఒక క్లారిటీ అవసరం. క్షమించడం అన్నింటికంటే శక్తివంతమైనది. ఇది ఆధ్యాత్మిక శక్తి మాత్రమే కాదు, ఎవరూ అంగీకరించకుండా ఉండలేని శక్తి కూడా! ఇది మన గౌరవాన్ని, విలువని, ఇంటర్నల్ స్ట్రెంత్ ని తెలియజేస్తుంది. అందరూ అనుకున్నట్టుగా బలహీనులుగా కాకుండా... క్షమించేగుణం మనల్ని మరింత స్ట్రాంగ్గా మారుస్తుంది. ఎందుకంటే ఇది కోపం, ద్వేషం, పగ తాలూకు చిక్కుముడిని విప్పి... యూనిటీ, శాంతిని తీసుకురావడానికి సాయపడుతుంది. ముఖ్యంగా మనం ఇతరులను క్షమించడం వల్ల.. వాళ్లలో కూడా క్షమాగుణం పెరుగుతుంది. ఇదొక చైన్ లాగా పెరుగుతూ పోతుంది.

**మహర్షి ఆశ్రమంలో...**

ఒకసారి, రాత్రిపూట రమణ మహర్షి ఆశ్రమంలో దొంగలు పడ్డారు. మహర్షికి చాలామంది సంపన్నులు ఫాలోవర్స్ గా ఉన్నారు. వాళ్లు తరచుగా ఆశ్రమానికి వచ్చిపోతూ ఉండేవారు.. వాళ్లు కానుకలు ఇచ్చిపోతారు.. కాబట్టి, ఆశ్రమంలో ధనరాశులు ఉంటాయని అనుకున్నారు దొంగలు. సడెన్ గా వాళ్లు లోపలి గదిలోకి ప్రవేశించారు. ధ్యానంలో కూర్చున్న మహర్షిని లేపి.. అసభ్యంగా తిట్టారు. డబ్బు. విలువైన వస్తువులు ఎక్కడున్నాయో చెప్పమని గొడవ చేశారు. ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో.. ఆయన్ను కొట్టడం మొదలు పెట్టారు. ఈ గందరగోళంతో మేల్కొన్న కొద్ది మంది శిష్యులు మహర్షి గదిలోకి పరిగెత్తారు. గాయపడ్డ గురువును చూసి భయపడ్డారు. చూస్తుండగానే.. దొంగలు వాళ్లకు కావాల్సిన వాటిని ఎత్తుకుపోయారు.

మా గురువు మీదే చెయ్యి చేసుకుంటారా? అనుకుంటూ శిష్యులు కర్రలు, రాళ్లు చేతిలో పట్టుకొని.. దొంగలను వెంబడించాలి అనుకున్నారు. దానికి సిద్ధం అవుతుండగా 'వద్దు... వాళ్ల వెంట వెళ్లొద్దు' అన్నాడు రమణ మహర్షి. 'ఒక్క నిమిషం ఆగి ఆలోచించండి. మీ పళ్లు... నాలుకను కొరికితే వాటిని తీసేస్తారా?' అని అడిగాడు. ' అలాగే, మనమంతా మనుషులం... ఈ కాస్మిక్ చైన్ లో అందరం ముడిపడి ఉన్నాం.



మనమంతా ఒక్కటే అయినప్పుడు.. కోపానికి, ద్వేషానికి స్థానం ఎక్కడుంది?" అని అడగడంతో శిష్యులకు లోతైన ఆధ్యాత్మిక పాఠం అర్థమైపోయింది.

**రెండు సమాధులు తవ్వాలి**

'ఎవరైతే ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటారో.. వాళ్లు రెండు సమాధులు తవ్వాలి' అని ఓ చైనా సామెత. క్షమించలేకపోవడం ఎంత ఘోరమైందో దీన్ని బట్టే అర్థమవుతుంది. క్షమించకపోతే.. ఆ పరిస్థితికి కారణమైన ఇద్దరు వ్యక్తుల్నీ ద్వేషం తినేస్తుంది. ప్రతీకారం తీర్చు కోవాలని ఎదురుచూస్తుంటే.. ముందు మనల్ని మనం తినేయడానికి అనుమతిచ్చినట్టే. పగ మనల్ని సంతోషపెట్టదు. కోపంతో సంతృప్తి పొందినవాళ్లని ఎక్కడైనా చూశారా? కానీ, క్షమించడం వల్ల సంతృప్తి, శాంతి లభిస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. క్షమ అనేది ఒక మంచి గుణం. ఇతరుల పనులకు, చెడు ప్రవర్తనకు ప్రతికూలంగా స్పందించే భారం నుంచి... మనసుకు ఉపశమనం కలిగిస్తుంది. క్షమించడం వల్ల హృదయంలో మరింత కరుణ పెరుగుతుంది. ఇది మనల్ని ప్రకాశింపజేస్తుంది.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
RNI NO. TELTEL/2014/61071
ఆదివారం ఆగస్ట్ 23, 2026

# కంటెంట్ ఈజ్ కింగ్ అని హుషార్ పిట్టలు మరోసారి నిరూపించింది: నిర్మాత వెంకట్ యాదవ్

**తొలివారంలో 5 కోట్ల 27 లక్షల గ్రాస్ సాధించిన హుషార్ పిట్టలు**

జన తెలంగాణ సినిమా

అన్ను, వాసవి గణేషన్ జంటగా రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషార్ పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించిన ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేశాయి. ఆగస్టు 15న ఈ చిత్రం అనూహ్యమైన ఓపెనింగ్స్‌తో, అద్భుతమైన మౌత్‌టాక్‌తో హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో బ్లాక్‌బస్టర్ విజయంగా నిలిచింది. తొలివారంలో ఈ చిత్రం 5 కోట్ల 27 లక్షల గ్రాస్‌ను సాధించి విజయవంతంగా రెండోవారంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా మూవీ టీమ్ థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో

దర్శకుడు బిక్షు మాట్లాడుతూ "చిన్న సినిమాగా వచ్చి పెద్ద సినిమాల మధ్యలో హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతోంది. రెండవారంలో కూడా అడుగుపెట్టినందుకు ఆనందంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డే రోజు మా సినిమా థ్యాంక్స్ మీట్ జరగడం ఎంతో సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో చిరంజీవితో సినిమా తీస్తాను. నా దగ్గర కథ రెడీగా ఉంది. హుషార్ పిట్టలు సినిమాను ప్రేక్షకులు




ఎంతగానో ఆదరించి నా లాంటి కొత్త దర్శకుడిని ప్రోత్సాహించడం ఎంతో ఎనర్జీని ఇచ్చింది. భవిష్యత్‌లో మరిన్ని యూత్‌ఫుల్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తాను అన్నారు.

హీరో అన్ను మాట్లాడుతూ " నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమాను ప్రేక్షకులకు రీచ్ కావడానికి కారణమైన సురేష్‌బాబు, బెక్కెం వేణుగోపాల్ కు థ్యాంక్స్. పెద్ద సినిమాల మధ్యలో విడుదలైన మా సినిమా రెండో వారంలోకి అడుగుపెట్టింది. యూత్ మా సినిమాకు బ్రహ్మారథం పడుతున్నారు. పేరెంట్స్ కూడా మా సినిమా చూస్తున్నారు. నా తొలిసినిమానే ఇంత పెద్ద సక్సెస్ కావడం ఆనందంగా ఉంది. మా సినిమాలో ఉన్న సందేశాన్ని అందరూ బాగా రీసీవ్ చేసుకుంటున్నారు. త్వరలోనే ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తాను' అన్నారు.

నిర్మాత కె.వెంకట్ యాదవ్ మాట్లాడుతూ " నన్ను నమ్మి ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చి సినిమా చూసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. తొలి సినిమాతోనే నిర్మాతగా మంచి గుర్తింపు వచ్చింది. పెద్ద సినిమాల మధ్యలో మా చిన్న సినిమా హుషార్ పిట్టలు విడుదలై తొలివారంలో 5 కోట్ల 27 లక్షల గ్రాస్‌ను వసూలు చేసి రెండోవారంలోకి అడుగుపెట్టడం హ్యాపీగా ఉంది. సినిమా చూసిన ప్రేక్షకులు ఓ మంచి సినిమా చూశామని చెబుతుంటే ఆనందంగా ఉంది. సినిమాను చూసి సినీ విశ్లేషకులు ఎంతో జెన్యూన్ రివ్యూ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూసి కనెక్ట్ అవుతున్నారు. ఇది చాలా రియలిస్టిక్ కథ. అందరూ ఈ సినిమాను ఆదరిస్తున్నారు. రెండు తెలుగు, రాష్ట్రాల్లో మా సినిమాను ఆదరిస్తున్నారు. ఈ సినిమాను హిట్ చేసిన ప్రేక్షకులే మా స్టార్స్. అర్హతను బట్టి దేవుడు మనకు అన్నీ ఇస్తాడు అనేది నేను నమ్ముతున్నాను' అన్నారు.

బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ " కొత్తవారితో తెరకెక్కించిన ఈ సినిమా మంచి ఓపెనింగ్స్‌తో ప్రారంభమై నేటి హౌస్‌ఫుల్ వసూళ్లతో కొనసాగడం గొప్ప విషయం. కంటెంట్ ఈజ్ కింగ్ అని ఈ సినిమాను మరోసారి ప్రూవ్ చేసింది. ఈ సినిమా ప్రభంజనమైన ఓపెనింగ్స్‌తో ఎక్స్‌పెక్ట్ చేయని విధంగా తొలివారంలో 5 కోట్ల 27 లక్షలు సాధించింది.ఇది అక్షరాల నిజమైన కలెక్షన్స్.. ఇది జెన్యూన్ హిట్. ఈ రోజు.. కొత్త సినిమాలు విడుదలైన హుషారు పిట్టలు సినిమా 200 సెంటర్స్‌లో ఆడుతోంది. ఇప్పటి వరకు 5 లక్షల మంది ఈ సినిమాను చూశారు. భవిష్యత్‌లో ఈసినిమా ప్రేక్షకులకు మరింత రీచ్ అవుతుంది. ఈ సినిమా టాక్ తెలుసుకుని దిల్‌రాజు గారు అభినందించారు. దర్శకుడు వినాయక్ గారు కూడా విషెస్ తెలియజేశారు. సినీ పరిశ్రమలోని ప్రముఖులు ఫోన్ చేసి అభినందిస్తున్నారు.అన్నారు.

హీరోయిన్ వాసవి గణేషన్ మాట్లాడుతూ " సినిమా సక్సెస్ సాధించడమే కాకుండా రెండో వారంలోకి సక్సెస్‌ఫుల్‌గా అడుగుపెట్టడం ఆనందంగా ఉంది. ఆడియన్స్ ఓ మంచి సినిమాను ఆదరించి మా కష్టానికి తగిన ప్రతిఫలం ఇచ్చారు. భవిష్యత్‌లో మరిన్ని మంచి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను' అన్నారు.

## ఒక్క లైక్... 'స్పిరిట్' వివాదంపై దీపికా స్పందనిదే!



ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' . ఈ సినిమా నుంచి దీపికా పదుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. "ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే" అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది.హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రీని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి.



## 'హాయ్'... దేవసేన

"నన్ను ఒకమ్మాయి వద్దని వెళ్లిపోయిందమ్మా" అంటున్నాడు ఓ యువకుడు. "ఎవరురా నిన్ను వద్దనేది.. ఆమె ఏమయినా మిస్ వరల్డ్ అనుకుంటుందా?" అని తన కొడుకుని అడుగుతుంది తల్లి. మరి ఇంతకీ ఈ అబ్బాయిని కాదన్న ఆ మిస్ వరల్డ్ ఎవరో తెలుసుకోవాలంటే 'హాయ్' సినిమా చూడాల్సిందే. కథానాయిక నయనతార, కవిన్ జంటగా నటించిన చిత్రమిది. విష్ణు తెరకెక్కించారు. ఈ నెల 28న రానుందీ సినిమా. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమంలో భాగంగా ట్రైలర్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "ఊర్లో అందరికీ రకరకాల సమస్యలు ఉన్నాయి. కానీ నువ్వేంటి ఒక అమ్మాయి లవ్ చేయలేదని చచ్చిపోతానంటున్నావ్" అంటూ సాగుతున్న ఈ ట్రైలర్ సినీప్రియుల్లో నవ్వులు పూయిస్తుంది. ఇందులో దేవసేన పాత్రలో కనువిందు చేయనుంది నయన్. రొమాంటిక్ కామెడీ డ్రామాగా తీర్చిదిద్దిన ఈ చిత్రంలో రాధికా శరత్ కుమార్, కె.భాగ్యరాజ్, ప్రభు తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి.

## ప్రముఖ హీరోయిన్ లయ చేతుల

**'ప్రేమబానిస' పూజా కార్యక్రమం, పోస్టర్**

జన తెలంగాణ సినిమా

హనీ క్రియేషన్స్ సమర్పణలో హీరోలు శ్రీ, రాజువర, హీరోయిన్ శృతి శంకర్, నటులు అప్పారావు, రైజింగ్ రాజు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ప్రేమబానిస'. ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే – దర్శకత్వం సలీం భాషా. నిర్మాతలు ఎస్. మహబూబ్ భాషా, కె. ప్రభాకర్. ఈ చిత్రానికి సంబంధించి ఫిలిం ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ హీరోయిన్ లయ చేతుల మీదుగా పూజా కార్యక్రమం, పోస్టర్ లాంఛ్ ఘనంగా జరిగింది. ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటో గ్రఫీ శివ నిర్వహిస్తుండగా, అశోక్ ఎడిటింగ్ బాధ్యతలను సమకూరుస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సలీం భాషా మాట్లాడుతూ... హీరోయిన్ లయ చేతుల మీదుగా 'ప్రేమబానిస' పోస్టర్ విడుదల కావడం చాలా ఆనందంగా ఉంది. మా చిత్ర కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా వచ్చిన లయకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రేమబానిస' అందర్నీ అలరించే కథాంశంతో రూపుదిద్దుకుంటోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుందనన్న నమ్మకం ఉంది. సెప్టెంబర్ నుండి కర్నూల్ లో ఈ చిత్రం శరవేగంగా రెగ్యులర్ షూటింగ్ జరగనుంది అని తెలిపారు.




నిర్మాతలు ఎస్. మహబూబ్ భాషా, కె. ప్రభాకర్ లు మాట్లాడుతూ.. ప్రస్తుతం టాలీవుడ్ లో వస్తోన్న ప్రేమకథలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఎక్కడా రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మించనున్నాం అని తెలిపారు.

హీరోలు శ్రీ, రాజువర మాట్లాడుతూ.. యువతరం మెచ్చే కథాంశంతో ఈ సినిమా రూపుదిద్దుకోనుంది. మాకు ఈ సినిమాలో అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

హీరోయిన్ శృతి శంకర్ మాట్లాడుతూ.. చక్కటి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన కథానాయిక పాత్రకు పూర్తి న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ చిత్రానికి పీఆర్ ఓ: బాబునాయక్ (సినీలోకం –సినీ సందడి).

## రామోజీ ఫిల్మ్ సిటీలో 'డేవిడ్ రెడ్డి' యాక్షన్



'డేవిడ్ రెడ్డి'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు కథానాయకుడు మంచు మనోజ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ సినిమాని హనుమా రెడ్డి యక్కంటి తెరకెక్కిస్తున్నారు. భరత్ మోటుకూరి, వెంకట్ రెడ్డి నల్ల గంగుల నిర్మిస్తున్నారు. మరియా ర్యాబోషాప్కా కథానాయిక. ఈ చిత్రం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. దాదాపు నెల రోజులుగా సాగుతున్న ఈ షెడ్యూల్‌లో భాగంగా బాలీవుడ్ నటి సౌందస్ మౌఫకీర్‌పై ఓ ప్రత్యేక గీతాన్ని తెరకెక్కిస్తున్నారు. దీనికి శ్రష్టి వర్మ నృత్యరీతులు అందిస్తున్నారు. అలాగే మరోవైపు మనోజ్, సముద్రఖని, రమ్యకృష్ణలపై కీలక క్లైమాక్స్ ఫైట్‌ని చిత్రీకరిస్తున్నారు. ఈ పోరాట ఘట్టం చాలా కొత్తగా, ఆసక్తికరంగా ఉంటుందని.. దీనితో పాటు ప్రత్యేక గీతం సినిమాకి ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇది 1897–1920 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగే ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. ఇందులో మనోజ్ శక్తిమంతమైన యోధుడిలా.. సరికొత్త లుక్‌లో అలరించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, ఫైట్స్: సుప్రీమ్ సుందర్, వింగ్ చున్ అంజి, కూర్పు: ఉజ్వల్ కులకర్ణి, ప్రొడక్షన్ డిజైన్: తాళ్లూరి కృష్ణ మోహన్, ఛాయాగ్రహణం: వేణు ఆచార్య.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775